# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in    ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు దిన పత్రిక

సంపుటి : 02    సంచిక : 189  గురువారం  19- 03 - 2026    పేజీలు : 8    వెల. 2/-

Printed by  Guntur,  Prakasam,  Krishna , Circulated From Guntur,  Prakasam,  Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana




## ముఖ్య ప్రకటనలు

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.
ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

**Ph.No: 98497 07349**



































# దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం



**చీరాల, మార్చి 18 (క్రైమ్ కౌంటర్):** కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన దివ్యాంగ శక్తి పథకం కింద దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని బాపట్ల జిల్లా చీరాల ఆర్టీసీ బస్టాండ్‌లో స్థానిక ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, డిపో మేనేజర్ శ్యామల పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే దివ్యాంగులతో కలిసి చీరాల నుంచి చిన్నగంజం వరకు బస్సులో ప్రయాణించారు. రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులకు ఉచిత ప్రయాణం కల్పించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి దివ్యాంగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇప్పటికే స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, దివ్యాంగులకు ఇచ్చిన హామీ మేరకు ఇప్పుడు ఉచిత ప్రయాణాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం దివ్యాంగులను నిర్లక్ష్యం చేసిందని విమర్శిస్తూ, కూటమి ప్రభుత్వం వారికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ఏపీఎస్ఆర్టీసీ అధికారులు, ఏఎంసీ చైర్మన్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల రహిత సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..!

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి




**క్రైం కౌంటర్ న్యూస్ వెల్దుర్తి : పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం సమస్యల రహిత సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం నిర్వహించిన ప్రజాదర్బార్ లో ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధి ఫలాలను కూటమి ప్రభుత్వం పంచుతుందని చెప్పారు చంద్రబాబు నేతృత్వంలో ఒక ప్రశాంత వాతావరణంలో పండుగలాగా అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి-ఐదుగురు అరెస్ట్



**ఈపురుపాలెం, మార్చి 18 (క్రైమ్ కౌంటర్) :** బుధవారం నక్కలవారి పాలెం ప్రాంతంలో పేకాట స్థావరంపై పోలీసులు దాడి నిర్వహించారు. ఎస్ఐ చంద్రశేఖర్ తన సిబ్బందితో కలిసి అకస్మాత్తుగా దాడి చేయగా, అక్కడ పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు.

ఈ దాడిలో వారి వద్ద నుంచి రూ. 11,200 నగదు, ఆరు మొబైల్ ఫోన్లు, ఆరు బైకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు

# మాల మహానాడు పెదకూరపాడు నియోజకవర్గ మరియు మండల నూతన కమిటీ లు నియమించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్







**క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు** పల్నాడు జిల్లా క్రోసూరు ... ఈరోజు పెదకూరపాడు నియోజకవర్గంలోని క్రోసూరు కేంద్రంగా చేసుకొని నియోజకవర్గ ఇన్చార్జ్ మాతంగి సుధాకర్ ఆధ్వర్యంలో పెదకూరపాడు నియోజకవర్గ 0లో నియోజకవర్గ యూత్ అధ్యక్షులుగా పైర్ధ సుబ్బారావును, నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా మాతంగి దయాకర్ ను, క్రోసూరు మండల అధ్యక్షులుగా ఎర్రబాలెంనకు చెందిన పైర్ధ దేవదాసును బయ్యవరం నకు చెందిన జెర్రిపోతు కన్నారావు ను క్రోసూరు మండల కార్యదర్శిగా అలాగే 88 తాళ్లూరు కు చెందిన పల్లం రాజేష్ కు గ్రామ అధ్యక్షులుగా ఈరోజు ఎంపిక చేస్తూ నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ గారి ఆదేశాల మేరకు ఈ నూతన కమిటీలు నియమిస్తున్నట్టు రాష్ట్రంలో ఎక్కువ జనాభాగా ఉన్న మాలలు ఈరోజు ఐక్యత కరువై ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా అన్ని రంగాల్లో వెనుకబడిపోతున్నారని రాజకీయ పార్టీలు కూడా మాలల అభివృద్ధిని విస్మరించాయని వీటన్నిటిని తిరిగి పొందాలంటే మాలలను చైతన్యం చేస్తూ గ్రామ గ్రామాన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్తూ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ పేరిట మాలలకు జరిగిన తీవ్ర అన్యాయాన్ని ప్రతి గ్రామంలో మాల పల్లెలకు తీసుకెళ్లి వారిని చైతన్యం చేస్తూ రాజ్యాంగం ద్వారా వచ్చిన ఫలాలను ఏ విధంగా అనుభవించాలో కొన్ని అవగాహన కార్యక్రమాల ద్వారా నియోజకవర్గంలో యూత్ కమిటీలు,విద్యార్థి కమిటీలు, మహిళా కమిటీలను వేస్తూ వారిని చైతన్యం చేసే దిశగా పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగస్తులు జంగం కోటేశ్వరరావు, ఉమ్మడి గుంటూరు జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ గోదాబాల, న్యాయవాది పిల్లి సుదీర్, నరసరావుపేట మండల అధ్యక్షులు ముచ్చు బ్రహ్మ 0, జంగా సీతయ్య, పెరికల థామస్, మరియు వివిధ గ్రామాల కార్యకర్తను పాల్గొన్నారు ...

తదుపరి రాష్ట్ర అధ్యక్షుల డా గోదా జాన్ పాల్ కు నూతనంగా ఎంపికైన కమిటీ దుశాలవా పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది ...

జై భీమ్

మాతంగి సుధాకర్

మాల మహానాడు పెదకూరపాడు నియోజకవర్గ ఇన్చార్జ్

# సత్తెనపల్లి పట్టణం 17వ వార్డు ఎంపీపీస్ శాలివాహన నగర్ మరియు ఎంపీపీ స్ వడ్డవల్లీ స్కూల్స్ నందు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు





సత్తెనపల్లి బస్టాండు నుంచి దివ్యాంగులతో కలిసి బస్సు ప్రయాణం చేసిన శాసనసభ్యులు కన్నా గారు

కూటమి ప్రభుత్వం వచ్చాక దివ్యాంగులకు అందుతున్న సంక్షేమ పథకాలు వారి యోగక్షేమాలు గురించి అడిగి తెలుసుకున్న శాసన సభ్యులు కన్నా గారు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దివ్యాంగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తుంది.

రాష్ట్రంలో దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత సదుపాయం కల్పిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది.

సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ప్రెస్ బస్సుల్లో మహిళలకు స్త్రీశక్తి పథకం కింద ఉచిత ప్రయాణం కల్పిస్తుండగా, వీటిలో దివ్యాంగులకు కూడా ఉచిత ప్రయాణం వర్తింపజేసింది.

40 శాతం, అంతకంటే ఎక్కువ శాతం వైకల్యం ఉన్న దివ్యాంగులకు ఉచిత ప్రయాణం వర్తిస్తుంది.

ఈ పథకాన్ని మార్చి 18న గుంటూరు బస్ స్టాండ్ లో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రారంభిస్తున్నారు.

డిసెంబరులో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు హామీ.. :

గత ఏడాది డిసెంబరు 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు.. వారికి ఇంద్రధనస్సు పేరిట ఆరు పథకాలు ప్రకటించారు.

అందులో ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కూడా ఒకటి.

2026, ఫిబ్రవరి 24న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నారు. 2026 ఫిబ్రవరి 28న ఉత్తర్వు జారీ చేశారు ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న ప్రభుత్వ అధికారులు రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సత్తెనపల్లి పట్టణ బస్టాండ్ నందు దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు






**సత్తెనపల్లి నియోజకవర్గం** సత్తెనపల్లి పట్టణం 17వ వార్డు ఎంపీపీస్ శాలివాహన నగర్ మరియు ఎంపీపీ స్ వడ్డవల్లీ స్కూల్స్ నందు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు విద్యార్థులకు పెట్టే ఆహార విషయంలో ఎలాంటి లోపం చూపవద్దని నాణ్యత విషయంలో అసలు రాజీ పడొద్దు అని సూచించారు

విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు ఆహారం రుచి నాణ్యత మరియు పరిమాణంపై విద్యార్థులను అడిగి అభిప్రాయాలు తెలుసుకున్నారు వంట చేసే ప్రదేశం సరుకులు నిల్వ ఉంచే గది మరియు భోజనం వడ్డించే ప్రదేశాలు పరిశుభ్రతను పాటించాలి మధ్యాహ్నం భోజనం నుంచి స్టూడెంట్స్ కిట్స్ వరకు నాణ్యత పెంచి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని నాణ్యతతో అందిస్తున్నాము గత ప్రభుత్వ మాదిరిగా కాకుండా విద్యార్థులకు ఇచ్చే కిట్ల పై పార్టీ రంగులు చిహ్నాలు ఫోటోలు లేకుండా అందిస్తున్నాము గత ప్రభుత్వం విద్య వ్యవస్థను అస్తవ్యస్తం చేసింది విద్యాశాఖలో అమలు చేస్తున్న వివిధ సంస్కరణలను వివరించారు గత ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య విధానాల వల్ల బలహీనపడిన విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందిపాఠశాలలను విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు మొదటి మెట్టుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న ఉపాధ్యాయులు ,రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు

క్రైం కౌంటర్ గుంటూరు

# అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** పెదకూరపాడు నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా అమరావతిలో అన్నీ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ . పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తో కలిసి అన్ని శాఖల అధికారులతో సమగ్రంగా చర్చించిన ఎమ్మెల్యే. నియోజకవర్గంలో పెండింగ్ సమస్యలపై ప్రత్యేక దృష్టి తాగునీరు, రహదారులు, విద్యుత్, వ్యవసాయం, విద్య, వైద్యం వంటి ప్రాధాన్య అంశాలపై సమీక్షించిన ఎమ్మెల్యే.

ప్రజలకు వేగంగా సేవలు అందించాలనే లక్ష్యంతో అధికారులకు దిశానిర్దేశం చేసి అభివృద్ధి పనుల్లో ఆలస్యం సహించబోమని స్పష్టం చేసిన ఎమ్మెల్యే. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు సూచించిన ఎమ్మెల్యే. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సమన్వయంగా పారదర్శకంగా ,సమర్థవంతంగా పాలన అందించాలనే ప్రభుత్వ సంకల్పం

ప్రజల ఆశలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాల అమలుకు కట్టుబడి పని చేయాలన్న ఎమ్మెల్యే కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్, డిఆర్ఓ , ఆర్డీవో , డిఎఫ్ఓ , జిల్లాస్థాయి అధికారులు మరియు జిల్లా పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు

# వీధి కుక్కలను పట్టించుకోరా..

*వీధి కుక్కల భారి నుండి ప్రజలను కాపాడండి - బి. శ్రీను నాయక్.*



**క్రైమ్ కౌంటర్ : చిలకలూరిపేట–** ప్రభుత్వం పన్ను వసూళ్ల మీద రాయితీ ఇస్తూ రాష్ట్రం అంతటా మున్సిపల్ అధికారుల చేత వసూలు చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, పన్ను వసూళ్లపై ఉన్న శ్రద్ధ వీధి శునకాలను నియంత్రించడంలో ఎందుకు లేదని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీను నాయక్ ప్రశ్నించారు. ఇటీవల కాలంలో పట్టణం లోని 10వ వార్డులో సుమారు 11 మందిని వీధి శునకాలు కరిస్తే ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారన్నారు. ఈ వార్డుతోపాటు పలు వార్డుల్లో వీధి శునకాలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయని ప్రజలు వీధి శునకాల బారి నుంచి ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని బ్ర తకవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయని మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్లనే ఇటువంటి దౌర్భాగ్య పరిస్థితులు ఏర్పడ్డాయని శ్రీను నాయక్ తీవ్రస్థాయిలో విమర్శించారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ వీధి శునకాల సమస్యలను మున్సిపల్ కౌన్సిలర్ల, మున్సిపల్ అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకోని వెళ్లిన ఉపయోగం లేకుండా పోయిందని చివరికి వారి పదవీకాలం కూడ ముగిసిందన్నారు. అధికారులు కుక్కలకు ఏ బి సి వ్యాక్సిన్ చేసి తిరిగి అదే ప్రాంతంలో వదులుతున్నారని కుక్కలు తిరిగి ఆ ప్రాంతంలో యదేచ్ఛగా స్వైర విహారం చేస్తూ ప్రజలపై దాడులు చేస్తున్నాయని తెలిపారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు వీధి శునకాలను ప్రజల నివాస ప్రాంతాలు, దేవాలయాలు, పాఠశాలలు, ఆసుపత్రి లాంటి సున్నిత ప్రదేశాల నుంచి తీసుకుని వెళ్లి సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి వాటి యోగక్షేమాలను చూడాలని కోరారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ప్రజల ఆగ్రహానికి గురి కావలసి వస్తుందని హెచ్చరించారు.

# ఉచిత బస్సు పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం అమరావతి ఆర్టీసీ బస్టాండ్ వద్ద దివ్యాంగులకు ఉచిత బస్సు పథకం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నా పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ . పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తో కలిసి కార్యక్రమానికి హాజరై దివ్యాంగులతో కలిసి బస్సు ప్రయాణం చేసిన ఎమ్మెల్యే. దివ్యాంగులతో కలిసి కూర్చుని భోజనం చేసి మానవత్వాన్ని చాటిన ఎమ్మెల్యే, కలెక్టర్. ప్రతి దివ్యాంగుడు గౌరవంతో జీవించాలి అన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్న ఎమ్మెల్యే. సంక్షేమమే లక్ష్యంగా రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు మరిన్ని సౌకర్యాలు అందించే దిశగా చర్యలు తీసుకుంటుందన్న ఎమ్మెల్యే. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు జాన్ సైదా మండల పార్టీ అధ్యక్షులు మంచినేని రాజా, పెదకూరపాడు మండల అధ్యక్షులు ఏటుకూరు బ్రహ్మయ్య , తాసిల్దార్ దానియేలు, ఎంపీడీవో టీ. పార్వతి, పెదకూరపాడు ఎంపీడీవో సాయిలీల, నియోజకవర్గం ఎస్సీ నాయకులు ఎడ్లూరి దానియేలు, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ రైల్వేజోన్ కార్యకలాపాలు త్వరలో ప్రారంభం: అశ్వినీ వైష్ణవ్




ఢిల్లీ, మార్చి 18 విశాఖపట్నం రైల్వేజోన్ కార్యకలాపాలు త్వరలో ప్రారంభమవుతాయని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు. ఈరోజు(బుధవారం) లోక్‌సభలో ఆయన మాట్లాడారు. వైజాగ్‌లోని ముడసర్లోవ వద్ద 52.2 ఎకరాల భూమిని ఆగస్టు 2024లో ఏపీ ప్రభుత్వం రైల్వేశాఖకు అప్పగించిందని ప్రస్తావించారు. సౌత్ కోస్ట్ రైల్వేజోన్ ప్రధాన కార్యాలయ భవన నిర్మాణానికి రూ.106.89 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. 2025 జనవరిలో ఈ జోన్‌కు శంకుస్థాపన జరిగిందని.. ప్రస్తుతం ప్రధాన కార్యాలయ భవన పునాది పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. జోన్ కార్యకలాపాలు ప్రారంభించేందుకు భవనం 'ది డెక్' సిద్ధమైందని అన్నారు. త్వరలోనే అక్కడి నుంచే పాలన జరుగుతుందని చెప్పుకొచ్చారు. రైల్వేజోన్ కోసం జనరల్ మేనేజర్, ఇతర ఉన్నతాధికారుల నియామకం పూర్తి చేస్తామని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. 2009–2014 మధ్య సగటున రూ. 886 కోట్లు ఉంటే, 2025– 26లో ఆంధ్రప్రదేశ్‌కు రికార్డు స్థాయిలో రూ.9,417 కోట్ల కేటాయింపులు జరిగాయని స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే రైల్వేట్రాక్ నిర్మాణ వేగం రెట్టింపు అయిందని వివరించారు. ప్రతి ఏటా సగటున 143 కిలోమీటర్ల మేర కొత్త ట్రాక్ పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. ఎర్రుపాలెం – అమరావతి – నంబూరు కొత్త రైల్వేలైన్ (57 కిలోమీటర్ల) కోసం రూ. 2047 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. ప్రస్తుతం భూసేకరణ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఏపీలో ప్రస్తుతం రూ. 70,232 కోట్ల విలువైన 39 రైల్వే ప్రాజెక్టులు (కొత్త లైన్లు, డబ్లింగ్) పనులు కొనసాగుతున్నాయని చెప్పుకొచ్చారు. విజయవాడ – గూడూరు మూడవ రైల్వేలైన్, గుంతకల్ – గుంటూరు డబ్లింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వివరించారు.

# పరనిష పుట్టినరోజు ఆఇంట్లో పండగే.



**బిక్కవోలు క్రైం కౌంటర్ మార్చి 18** తమ ఇంట్లో చిన్నారి "పరనిష"పుట్టినరోజు తమకు పండగ రోజు అని ఆ ఆనందం తమతో పాటు పలువురు పంచుకోవాలని నిస్వార్థంగా అలోచించి తుమ్మలపల్లి గ్రామంకు చెందిన పోలినాటి సురేష్ అరుణ కుమారి దంపతులు తమ కుమార్తె "పరనిష,"

పుట్టినరోజు సందర్భంగా బిక్కవోలు మండలం బలభద్రపురం కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద వృద్ధులకు మూడు పూటలా అన్నదానం జరిపించి వారి ఆకలి తీర్చారు.. ఈ సందర్భంగా అన్నదానం లో పాల్గొని ఆకలి తీర్చుకొన్న వృద్ధులు అన్నదాత సుఖీభవ అని పరనిష ను ఆశీర్వదించారు.

ఎందరో కడుపునిండా తిండి లేని నిర్భాగ్యులు ఈ ప్రపంచం లో జీవినం కష్టంగా జీవిస్తున్నారు. వారి కోసం ఆలోచించే సురేష్ అరుణ లాంటి వారు కొందరే ఉంటారు.తమ ఇంట జరిగే వేడుకలో తమతో పాటు అందరూ ఆ రోజు సంతోషంగా ఉండాలని ఈ రోజు బుధవారం ఈ అన్నదానం జరిపించిన అరుణ సురేష్ దంపతులకు ట్రస్ట్ కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతీ సంవత్సరం పరనిష పుట్టినరోజు న తప్పకుండ అన్నదానం చేస్తూ ట్రస్ట్ కార్యక్రమంనకు అండగా నిలుస్తున్న సురేష్ అరుణ లకు ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ



**బాపట్ల జిల్లా, మార్చి18 (క్రైమ్ కౌంటర్):** బాపట్ల జిల్లా ప్రజలకు, మీడియా మిత్రులకు, పోలీస్ సిబ్బందికి శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలను జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ తెలియజేశారు.తెలుగు వారి కొత్త ఏడాది సందర్భంగా జిల్లాలోని సమస్త ప్రజలకు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ శ్రీ పరాభవ నామ సంవత్సరంలో ప్రతి ఇంటిలో సుఖశాంతులు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉగాది పండుగకు విశేష ప్రాధాన్యత ఉందన్నారు. హిందూ చంద్రమాన క్యాలెండర్ ప్రకారం తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండుగతోనే ప్రారంభమవుతుందని తెలిపారు. "ఉగాది" అనే పదంలోనే కొత్త సంవత్సర ఆరంభం అనే అర్థం దాగి ఉందన్నారు. పండుగ రోజుల్లో కూడా తమ కుటుంబాలకు దూరంగా ఉండి, ప్రజా రక్షణే ధ్యేయంగా విధులు నిర్వహిస్తున్న జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు ఎస్పీ ప్రత్యేకంగా ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# మంత్రి లోకేష్ బాబుని కలిసిన కొమ్మలపాటి



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** ఉండవల్లి నివాసంలో మానవ వనరుల అభివృద్ధిశాఖ, ఆర్టీజిఎస్, ఐటీ , ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తో భేటీ అయిన కొమ్మాలపాటి శ్రీధర్ ఈ సందర్భంగా పల్నాడు జిల్లాలోని పలు అంశాలపై లోకేష్ తో చర్చించారు కొమ్మాలపాటి శ్రీధర్ .


## ఇఫ్తార్ విందులో పాల్గొన్న నక్క ఎమ్మెల్యే ఆనంద్





క్రైం కౌంటర్ కోటేశ్వరరావు గుంటూరు జిల్లా : చుండూరు మండలం యడ్లపల్లి గ్రామం, అమృతలూరు మండలం పెదపూడి గ్రామం, చుండూరు మండలం యడ్లపల్లి, గ్రామం, మరియు అమృతలూరు మండలం పెదపూడి గ్రామాల్లో నిర్వహించిన ఇఫ్తార్ విందుల్లో వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, ముస్లిం సోదరులతో కలిసి ఆయన స్నేహపూర్వకంగా మమేకమై, వారితో ఆత్మీయంగా భోజనం చేశారు. రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా నిర్వహించిన ఈ ఇఫ్తార్ విందులు సామరస్యానికి, సౌహార్ద్రానికి ప్రతీకగా నిలిచాయి ఎమ్మెల్యే మాట్లాడుతూ, రంజాన్ మాసం త్యాగం, కరుణ, పరస్పర గౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలవరం ప్రారంభానికి ముందే నిర్వాసితులకు న్యాయం: సీఎం చంద్రబాబు




అమరావతి, మార్చి 18: పోలవరం ప్రాజెక్ట్ ముంపు గ్రామాల నిర్వాసితులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు(బుధవారం) సమావేశం నిర్వహించారు. పునరావాస పరిహార ప్యాకేజీ మూడో విడతలో భాగంగా నిర్వాసితులకు రూ.226 కోట్ల చెక్కును సీఎం అందించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి జీవనాడి అని, నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రయోజనాలు చేకూరతాయని తెలిపారు. గత పాలకులు నిర్వాసితులను పట్టించుకోకుండా, వరదల్లో ప్రజలు మునిగిపోతున్నా నిర్లక్ష్యంగా వదిలేశారని సీఎం విమర్శించారు.

రూ.226.6 కోట్లు జమ ప్రాజెక్ట్ కోసం తమ ఇళ్లు, భూములను త్యాగం చేశారని సీఎం తెలిపారు. గతంలో సంక్రాంతి సందర్భంగా మొదటి విడతగా రూ.800 కోట్లు, దీపావళి సమయంలో రెండో విడతగా రూ.916 కోట్లు చెల్లించినట్లు గుర్తుచేశారు. 21 నెలల్లో 26,149 మంది నిర్వాసితులకు మొత్తం రూ.1,943.53 కోట్లు చెల్లించామని వివరించారు. ప్రాజెక్ట్ రెండు దశలుగా నిర్మాణం జరుగుతోందన్నారు సీఎం. తొలి దశలో 38,068 మంది నిర్వాసితులు ఉన్నారని తెలిపారు. ప్రతి నిర్వాసితుడికి ఇంటి నిర్మాణం కోసం రూ.3.5 లక్షలు ఇస్తున్నామని, ఇంటి స్థలం కోసం రూ.2 లక్షలకు పెంచినట్లు వివరించారు. కేంద్ర ప్రాజెక్ట్ అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పనులు చేపడుతోందని తెలిపారు.

మరో రూ.5 వేల కోట్లు అవసరం.. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డయాఫ్రం వాల్ దెబ్బతిన్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో రూ.440 కోట్ల వ్యయంతో కట్టిన డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని.. ఇప్పుడు మళ్లీ వెయ్యి కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టామన్నారు. 6 -7 ఏళ్ల పాటు ప్రాజెక్ట్ ఆలస్యమైపోయిందని.. ప్రాజెక్ట్ ఏమైనా పర్వాలేదనే అహంకార ధోరణితో గత పాలకులు వ్యవహరించారని మండిపడ్డారు. వారం రోజుల్లో డయాఫ్రం వాల్ పూర్తవుతుందని, ప్రాజెక్ట్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. మూడోసారి గోదావరి పుష్కరాల నిర్వహణకు ముందే ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్ట్ పూర్తి అయ్యేందుకు మరో రూ.5 వేల కోట్లు అవసరమని, ఒక వంతెన కూడా నిర్మిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

పారదర్శకంగా చెల్లింపులు... నిర్వాసితుల త్యాగానికి ప్రతిఫలం పోలవరం ప్రాజెక్ట్ అని సీఎం పేర్కొన్నారు. నిర్వాసితులకు పారదర్శకంగా చెల్లింపులు జరుపుతున్నామని చెప్పారు. దళారులను నమ్మవద్దని సూచించారు. ప్రాజెక్ట్ ప్రారంభానికంటే ముందే నిర్వాసితులందరికీ న్యాయం చేస్తామని సీఎం హామీ ఇచ్చారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ప్రభుత్వ చీఫ్ విప్. జీవి.

**'రైతన్న మీకోసం' వారోత్సవాల్లో పాల్గొన్న జీవి**

**- రైతులతో ముచ్చటిస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించిన చీఫ్ విప్.**



క్రైమ్ కౌంటర్ : వినుకొండ – రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న రైతన్న మీకోసం వారోత్సవాల్లో భాగంగా బుధవారం బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామంలో జరిగిన వారోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్.జీవి ఆంజనేయులు పాల్గొని పర్యటించారు. గ్రామంలోని రైతు సేవా కేంద్రాల పరిధిలో ఉన్న రైతుల ఇళ్లకు వెళ్లి ఆయన స్వయంగా మాట్లాడారు. రైతులతో ముచ్చటిస్తూ కూటమి ప్రభుత్వం రైతాంగం కోసం ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ పథకాలు రైతులకు ఏ విధంగా అందుతున్నాయో రైతులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అన్నదాతల ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను,రైతులకు వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పెట్టుబడి సాయం అన్నదాత సుఖీభవ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైసిపి పాలనలో రైతాంగానికి తీవ్ర అన్యాయం చేశారని, పశుసంవర్ధక రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని,రోగనిర్ధారణ లేకపోవడం వల్ల పశు సంపద దెబ్బతిన్నదని ఆరోపించారు.నేడు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో వైసీపీలో వణుకు మొదలైందని నిరాధారమైన ఆరోపణలతో రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు.కూటమి ప్రభుత్వం పంట కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తుందన్నారు. పల్నాడు జిల్లాను ఆర్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు నాయుడు అన్ని విధాల సహకరిస్తున్నారని వినుకొండ ప్రాంత రైతులు ఉద్యాన పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.కార్యక్రమంలో వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖ అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపేదే ఉగాది గుంజా గంగారావు



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : ఈ ఉగాది కొత్త ఆశలు, కొత్త అవకాశాలు, కొత్త విజయాలనిచ్చేశుభాది ఉన్నారు పెదకూరపాడు నియోజకవర్గ బీసీ సెల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుంజ గంగారావు ఉగాది ..కేవలం కొత్త సంవత్సరాది కాదు.. ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపే శుభాది పెదకూరపాడు నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం శ్రేణులకు, కూటమి నాయకులకు పరాభవ నామ నూతన సంవత్సరాది శుభాకాంక్షలు పెదకూరపాడు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు గుంజ గంగారావు తెలిపారు. ఈ ఉగాది శుభాలకు ఆదిగా నిలవాలని, కొత్త ఆశలు, కొత్త అవకాశాలు, కొత్తవిజయాల కలబోతగా మారి, ప్రతి తెలుగింటిలో సరికొత్త వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు . పెదకూరపాడు నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం శ్రేణులకు, మిత్రపక్షపార్టీల నాయకులు, కార్యకర్తలకు నా హృదయపూర్వక పరాభవ నామ తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలు. నూతన తెలుగు సంవత్సరాది భానుడి తొలి కిరణాలతో పాటు మనందరి జీవితాల్లోకి కొత్త ఆశలు, కొత్త అవకాశాలు, కొత్త విజయాలు రావాలని, ఆ భగవంతుడి

ఆశీర్వాదం, మన సంకల్పం, పట్టుదలతో అవన్నీ సాకారం కావాలని కోరుకుంటున్నాను అన్నారు. ఉగాది అంటే కేవలం కొత్త సంవత్సరాది ప్రారంభం మాత్రమే కాదు. మన ఆలోచనలు, మన హృదయాలు, మన జీవితాల్లో కొంగొత్త వెలుగులు

శుభ ఆరంభం అని, సరికొత్త సంకల్పాల ప్రారంభం ఈ ఉగాది మన జీవితాలకు ఎప్పటికీ గుర్తుండిపోయే మధురానుభూతులు ఇవ్వాలని, మంచి ఆలోచనలు, సత్కార్యాలకు ప్రేరణగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాను. కూటమి పార్టీల్లానే ప్రతి కుటుంబం సంతోషంగా కలిసి మెలిసి ఉండాలని, కుటుంబ బంధాలను మరింత బలపరచుకోవాలని, ప్రతి ఒక్కరి మనసులో ఆనందం, మనశ్శాంతి, ఆత్మతృప్తి నిండాలని అభిలషిస్తున్నాను. ఉగాది పచ్చడి"లో ఉన్న ఆరు రుచుల్లా, జీవితం కూడా సుఖదుఃఖాలతో నిండినదేననే సత్యాన్ని గ్రహించి, అన్నింటినీ సమానంగా స్వీకరించే ధైర్యం, సహనం ఈ పర్వదినం నుంచే ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలి. అని గుంజ గంగారావు తెలిపారు

# అమరావతి మండలంలో ఎమ్మెల్యే ప్రవీణ్ సుడిగాలి పర్యటన





క్రైంకౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ : అమరావతి ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ . హాస్పిటల్ లో రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే. రోగులకు ఇచ్చే మందులను పరిశీలించి ఆసుపత్రికి సరఫరా అవుతున్న మందుల వివరాలను అడిగితెలుసుకున్న ఎమ్మెల్యే. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు అవసరమైన మౌలిక సౌకర్యాలను కల్పించాలని వైద్యులకు సూచించిన ఎమ్మెల్యే. పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించే విధంగా కుటమి ప్రభుత్వం పని చేస్తుందన్న ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మంచినేని రాజా, అమరావతి నాయకులు జి కిరణ్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఐదు రకాల బస్సుల్లో దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించొచ్చు: సీఎం

అమరావతి, మార్చి 18 దివ్యాంగ శక్తి పథకం ద్వారా లక్షల మందికి మేలు జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. దివ్యాంగ శక్తి ద్వారా 12.75 లక్షల మందికి ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. దివ్యాంగుల గౌరవాన్ని పెంచేందుకు ఈ పథకం అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈరోజు(బుధవారం) దివ్యాంగ శక్తి పథకాన్ని సీఎం ప్రారంభించారు. అనంతరం దివ్యాంగులతో కలిసి చంద్రబాబు, మంత్రి లోకేశ్ భోజనం చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగ శక్తి పథకంపై లబ్ధిదారులతో సీఎం మాట్లాడారు. ప్రజాసంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు..

ప్రజాసంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని సీఎం చంద్రబాబు వివరించారు. ఇవాళ ప్రారంభించిన ఈ దివ్యాంగ శక్తి పథకం తనకు ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని కలిగిస్తోందని చెప్పుకొచ్చారు. తాను, పవన్ కల్యాణ్, లోకేశ్ కలిసి ఈ పథకాన్ని ప్రారంభించి దివ్యాంగులతో ప్రయాణించటం ఆనందంగా ఉందని అన్నారు. దివ్యాంగులు అంటే విభిన్న ప్రతిభావంతులు, సమస్యను అధిగమించి విజయాలు సాధించే శక్తి ఉన్న వారని తెలిపారు. గతంలో 'చేయూత' కార్యక్రమం ద్వారా దివ్యాంగులకు సహాయం చేశామని ప్రస్తావించారు. ట్రైసైకిళ్లతో పాటు దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం నింపడానికి టూ వీలర్లను అందించామని గుర్తుచేశారు. రూ.500 ఉండే దివ్యాంగుల పెన్షన్‌ను రూ.6 వేలకు పెంచి ఇస్తున్నామని స్పష్టం చేశారు. తీవ్ర ఆరోగ్య ఇబ్బందుల్లో ఉండే దివ్యాంగులకు రూ.10 వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తున్నామని తెలిపారు. ప్రతి ఏడాది పింఛన్ల కోసం రూ.33 వేల కోట్లు ఖర్చుచేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

దివ్యాంగుల కోసం మరిన్ని కార్యక్రమాలు.. తమ ప్రభుత్వంలో ఇప్పుడు ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఎలాంటి ఛార్జీలు లేకుండా ఐదు రకాల బస్సుల్లో దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించవచ్చని అన్నారు. ఈ సౌకర్యం ద్వారా నెలకు ఒక్కొక్కరికీ రూ.2 వేల దాకా దివ్యాంగులకు ఆదా అయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. మొదటి నుంచి దివ్యాంగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భవిష్యత్తులోనూ దివ్యాంగులను ఆదుకునేలా మరిన్ని కార్యక్రమాలు అమలు చేస్తామని చెప్పుకొచ్చారు. దివ్యాంగ శక్తి పథకంతో ఈ ఉగాది మరింత ఆనందంగా చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేసే ఏ పథకం, ఏ కార్యక్రమమైనా నిరుపేదల సంక్షేమం కోసమేనని చెప్పుకొచ్చారు.

క్రైం కౌంటర్ ప్రకాశం



## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



**పామూరు, మార్చి 18, క్రైం కౌంటర్** కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతు పరాభవ నామ సంవత్సరం తెలుగు క్యాలెండర్ లోని 60 సంవత్సరాల చక్రంలో 40వ సంవత్సరం. పరాభవం అంటే సాధారణంగా ఓటమి లేదా అవమానం అని అర్థం వచ్చినప్పటికీ ఆధ్యాత్మికంగా అహంకారాన్ని జయించడం లోపాలను సరిదిద్దుకోవడం మరియు ఆత్మ పరిశీలన ద్వారా ఉన్నత స్థితికి సూచిస్తుందని, మనలోని అహంకారం, స్వార్థం వంటి వాటి వదిలి మంచి మార్గంలో నడవాలని ప్రకృతి ఇచ్చే ఒక అవకాశం అని, సవాళ్లను ఎదుర్కొని లోపాలను గుర్తించి అధిగమించే కాలం అని, సమయంలో అహంకారాన్ని వదిలి ఆత్మోన్నతికి ప్రయత్నించాలని, ఈ సంవత్సరానికి రాజుగా గురువు, సైన్యాధిపతిగా కేతువు ఉంటారని, పరాభవ అంటే భయపడాల్సిన అవసరం లేదని ఇది మనల్ని మనం సరిదిద్దుకొనే కాలమని పండితులు స్పష్టం చేస్తున్నారని దారపనేని పేర్కొన్నారు.

### రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న..

## మన్నం రమణయ్య (కంబాలదిన్నె గ్రామ కమిటీ అధ్యక్షుడు)



**పామూరు, మార్చి 18, క్రైం కౌంటర్** పామూరు మండలం కంబాలదిన్నె గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం లో భాగంగా బుధవారం కంబాలదిన్నె గ్రామ కమిటీ అధ్యక్షుడు మన్నం రమణయ్య, కార్యకర్తలు ఇంటింటికి తిరిగి రైతన్న మీకోసం గురించి రైతులకి వివరించారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ రామ శారద , వీఆర్వో దుద్దుకూరు శ్రీనివాసులు పంచాయితీ సెక్రెటరీ ఖాదరబాషా, కరెంట్ లైన్ మాన్ సుభాని రైతులు చెరుకూరి రమణయ్య, వడ్లమూడి మోహన్ రావు, చెరుకూరి వెంకటరత్నం ,గుదే వెంకటనారాయణ, కరెంటు అంకయ్య, గోళ్ల రత్తమ్మ, గోళ్ళ రామయ్య, గోళ్ళ మాల్యాద్రి మరియు తదితరులు పాల్గొన్నారు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా....**కొమరోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని కడప గుంటూరు హైవే రోడ్డు పై అక్కపల్లి గ్రామ సమీపంలో కొమరోలు మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన అబ్బూరి బాల నరసింహులు తండ్రి మాల కొండయ్య 33 సంవత్సరాలు గల వ్యక్తి తన ఏపీ 04 ఏపీ7269 నెంబర్ గల టీవీఎస్ ఎక్సెల్ పై కొమరోలు వైపు నుండి తాటిచెర్ల మోటు వైపుకు బయలుదేరి వస్తుండగా తాటిచెర్ల మోటు వైపు నుండి కొమరోలు వైపుకు వెళ్ళు గుర్తు తెలియని వాహనము వచ్చి అబ్బూరి బాల నర్సింహులు మోటారు బైకును గుద్దగా రోడ్డు పక్కన కిందపడి బలమైన రక్త గాయాలు అయి అక్కడికక్కడే చనిపోవడమైనది...

## కూచిపూడి నృత్యాలతో కనిగిరి చిన్నారులు ఆదర్శం

**ఒంగోలు క్రైంకౌంటర్ ప్రతినిధి,** కూచిపూడి అనేది ఆదర్శవంతమైన నాట్యం ఎందరో మహానుభావులు కూచిపూడి రంగాన్ని అణువణువున ప్రపంచానికి చాటారు.. అటువంటి కూచిపూడి నాట్యం బాల్యం నుండే నేర్చుకుంటూ చిన్నారులు ఆదర్శంగా నిలుస్తున్నారు. కనిగిరి శ్రీ విఘ్నేశ్వర కూచిపూడి నాట్యాలయంలో నాట్య గురువుకే. లక్ష్మి శిక్షణలో కూచిపూడి నేర్చుకుంటున్న చిన్నారులు జిల్లాకే ఆదర్శంగా నిలుస్తున్నారు. సుమారు వందమందికి పైగా చిన్నారులు కూచిపూడి నేర్చుకుంటూ చక్కటి హవా భావాలతో వారు చేస్తున్న నాట్యం ఎంతగానో ఆకట్టుకుంటుంది. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహిస్తూ కూచిపూడి నేర్చుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. కనిగిరి లోని సుభాష్ రోడ్ లో కోదండ రామాలయంలో శ్రీ విఘ్నేశ్వర కూచిపూడి నాట్యాలయం లో ఆలయంలో నాట్య గురువు కే లక్ష్మి ఆధ్వర్యంలోపొందుతున్న. చిన్నారులు వారిలో సుమారు 30 మందికి గజ్జ పూజ మహోత్సవం ఇటీవల ఘనంగా నిర్వహించారు. త్వరలో వీరందరూ కూడా మొదటిసారిగా స్టేజి ప్రదర్శనకు సిద్ధమవుతున్నారు. కూచిపూడి నాట్యం నేర్చుకోవాలను కొనే వారు 7780698718.. నెంబర్ను సంప్రదించాలని నాట్య గురువు. కే లక్ష్మి. అన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం విద్యార్థులకు




నేర్చుకోవాలని ఆసక్తి తద్వారా కనిగిరిలో కూచిపూడి నాట్య పట్ల ఆసక్తి పెరిగింది.చుట్టుపక్కల గ్రామాల నుండి చిన్నారులు ఇక్కడికి వచ్చి కూచిపూడి నేర్చుకోవడం జరుగుతుంది.. వీరందరూఎంతో శ్రద్ధతో నేర్చుకుంటూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు. మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కలలను తీర్చిదిద్దుతూ నాట్య గురువు కే లక్ష్మీ పర్యవేక్షణలో శ్రీ విఘ్నేశ్వర కూచిపూడి నాట్యలయం కనిగిరి చిన్నారుల అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.

## రంజాన్ తోఫా అందజేత -ఎమ్మెల్యే ఇంటూరి





**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** మొబైల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, గుప్తదాత, షేక్ సలాం సేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం పోతురాజు మిట్ట వద్ద ఉన్న షాది ఖానా లో సలాం ఆర్థిక సహకారంతో 200. ముస్లిం కుటుంబాలకు,10. రకాల కిరాణా వస్తువులు గల కిట్ల రంజాన్ తోఫాను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసంలో పేదలు కూడా ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకోవాలనే సదుద్దేశంతో సలాం 200. మందికి రంజాన్ తోఫా అందించడం ముదావహమన్నారు.

సలాంకు అల్లా ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయన్నారు. సోదరుడు సలాం కు తన సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని ఆయనభరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్లింల మీద ఉన్న అవ్యాజ ప్రేమతో ఇమామ్లకు గౌరవ వేతనం పెంచుతూ రూ.45 కోట్లను వెనువెంటనే విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

ముస్లింలకు నూతన షాదీ ఖానా ఏర్పాటుకు తన వంతు కృషి చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అర్హులైన ముస్లింలకు ఇండ్ల స్థలాలు అందజేస్తామన్నారు. ఈకార్యక్రమంలో మొబైల్ అసోసియేషన్ ఉపా ధ్యక్షుడు సలాం మాట్లాడుతూ, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాలనలో కందుకూరు దేదీప్యమానంగా వెలిగిపోతుందన్నారు. పట్టణంలో ని ముస్లింలను, గత ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవని, సలాం ఆవేదన వ్యక్తం చేశారు. సలాం ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ఆయనకు ఘన స్వాగతం పలుకుతూ, పూల వర్షం కురిపిస్తూ, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షులు దామ మల్లేశ్వరరావు, పూర్వ పట్టణ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, మౌలానాలు ముజీబ్ ,ఫై రోస్, రియాజ్, హసీమ్ లతోపాటు ,తెదేపా నాయకులు చిలకపాటి మధు, తెదేపా పట్టణ కార్యదర్శి సలాం తదితరులు పాల్గొని ప్రసంగించారు, ముస్లిం నాయకులు, ముస్లిం సోదర సోదరీమణులు అసంఖ్యాకంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం కుటుంబీకులు వారి వారి సమస్యలనుఆయనతో పంచుకున్నారు.

## సేవే శ్వాసగా... మాస్టర్ ఫౌండేషన్ ముందడుగు

### పేదలకు నిత్యవసర వస్తువులు..దుస్తుల పంపిణీ చేసిన వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్,

**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా...** సేవే శ్వాసగా మాస్టర్ ఫౌండేషన్ ముందడుగు వేస్తోందని ఆ సంస్థ ప్రతినిధి, వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ తెలిపారు. ప్రతి ఏడాది రంజాన్ సందర్భంగా నిరుపేదలకు కుల మతాలకతీతంగా నిత్యవసర వస్తువులు దుస్తుల పంపిణీ చేపట్టినట్టు ఆయన తెలిపారు. ఈ ఏడాది కూడా అదే రీతిలో నిరుపేద ముస్లింలకు ఇతర మత లోని పేదలకు నిత్య వన వస్తువులు, దుస్తులు పంపిణీ చేసినట్లు తెలిపారు. గతంలో మార్కాపురం పట్టణంలో కొంతమంది పేద మహిళలకు గుర్తించి వారికి కుట్టు మిషన్ లో శిక్షణ ఇప్పించి వారు ఆర్థికంగా నిలబడెందుకు కుట్టు మిషను ఉచితంగా పంపిణ్ణి చేసి వారి జీవనోపాడికి ఆసరాగా నిలిచారు. ఈ సేవా కార్యక్రమాలను తమ మాస్టర్ ఫౌండేషన్ ద్వారా నిరంతరం కొనసాగిస్తుంటామని తమ ఊపిరి ఉన్నంతవరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతుంటాయని ఆయన తెలిపారు. రంజాన్ మాసం సందర్భంగా అల్లాహ్ తో వైసీపీ మళ్ళీ అధికారంలోకి రావాలని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. కూటమి పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిందని, వైయస్ జగన్ మరోసారి సీఎం అయితేనే రాష్ట్రంలోని పేదల భవిష్యత్తు బాగుపడుతుందని ఆయన వ్యాఖ్యానించారు. మళ్లీ రావాలి జగన్ కావాలి వైసిపి పాలన అని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన వెల్లడించాడు. ప్రతి వైసీపీ



కార్యకర్త మరింత కష్టపడి వైసిపి అధికారంలోకి వచ్చేలా వైయస్ జగన్ మరోమారు సీఎం అయ్యేలా ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆయన పిలుపునిచ్చాడు....

## దివ్యాంగులతో ఉచితబస్సు ప్రయాణం! ఎం ఎల్ ఏ ఇంటూరి



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,**దివ్యాంగుల శక్తి పేరుతో, వారికి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టగా. కందుకూరులో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించారు. స్థానిక ఆర్టీసీ డిపోలో జరిగిన కార్యక్రమంలో, దివ్యాంగులతో కలిసి భోజనం చేశారు. తమకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన కూటమి ప్రభుత్వానికి దివ్యాంగులు కృతజ్ఞతలను తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఆర్. శ్రీనివాసులు, కంట్రోలర్ ఇన్స్పెక్టర్ ప్రసాదు, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, ఏపీఈడబ్ల్యూఐడి కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బెజవాడ ప్రసాద్, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, పార్టీ నేతలు రెబ్బవరపు మాల్యాద్రి, చుండూరి శ్రీను, రాయపాటి శ్రీను, పసుపులేటి రమణయ్య, కొత్తూరి వెంకట సుధాకర్, కోట కిషోర్, యర్రా ముసలయ్య, ఆర్టీసీ యూనియన్ నాయకులు మహేష్, శివ, సుబ్బారావు, రాజు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది, రంజాన్ ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ వేడుకలు



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** స్థానిక కోవూరు రోడ్డులోని శ్రీ గాయత్రి ఒలింపియాడ్ పాఠశాల నేడు సాంస్కృతిక సామరస్యానికి వేదికగా నిలిచింది. పాఠశాల ప్రాంగణంలో ముందస్తు ఉగాది సంబరాలు, రంజాన్ వేడుకలు మరియు గ్రాండ్ ఫుడ్ ఫెస్టివల్‌ను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ త్రివిధ ఉత్సవం విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల మధ్య ఐక్యతను చాటిచెప్పింది.

వేడుకలోని ముఖ్యాంశాలు:

భక్తిభావంతో రంజాన్ ప్రార్థనలు: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని, పాఠశాలలోని ముస్లిం విద్యార్థులు సామూహిక నమాజ్ నిర్వహించారు. లోకకల్యాణం మరియు శాంతిని కాంక్షిస్తూ వారు చేసిన ప్రార్థనలు అందరిలో ఆధ్యాత్మిక భావనను నింపాయి.

లి సాంప్రదాయ ఉగాది సంబరాలు: తెలుగు నూతన సంవత్సర రాకను పురస్కరించుకుని, షడ్రుచుల సమ్మేళనమైన 'ఉగాది పచ్చడి'ని అందరికీ పంపిణీ చేశారు. జీవితంలోని కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలనే సందేశాన్ని ఇస్తూ, మన సంస్కృతి సంప్రదాయాలను గౌరవించడంలో పాఠశాల ముందుంటుందని ఈ కార్యక్రమం నిరూపించింది.

ఘనంగా ఫుడ్ ఫెస్టివల్: ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ఫుడ్ ఫెస్టివల్. తల్లిదండ్రులు స్వయంగా తయారు చేసి పంపిన రకరకాల సాంప్రదాయ వంటకాలతో పాఠశాల ప్రాంగణం ఒక పెద్ద విందు భోజనశాలను తలపించింది. విద్యార్థులందరూ కలిసి కూర్చుని ఈ రుచికరమైన పదార్థాలను పంచుకుంటూ, సహజీవనం మరియు పంచుకోవడంలో ఉన్న ఆనందాన్ని అనుభూతి చెందారు.

యాజమాన్యం సందేశం:

ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, విద్యాబోధనతో పాటు విద్యార్థులలో అన్ని మతాల పట్ల గౌరవం, సామాజిక బాధ్యత మరియు సాంస్కృతిక అవగాహన పెంపొందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.


ఈ వేడుక విద్యార్థులు, సిబ్బంది మరియు తల్లిదండ్రుల మధ్య చిరునవ్వులను, పరస్పర గౌరవాన్ని నింపుతూ అత్యంత ఉత్సాహంగా ముగిసింది.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన.. గంగసాని హుస్సేన్ రెడ్డి (పామూరు మండల వైసిపి అధ్యక్షుడు)



**పామూరు, మార్చి 18, క్రైం కౌంటర్** వైసిపి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, మరియు వైసిపి పార్టీ కుటుంబ సభ్యులకు పామూరు మండల వైసిపి అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పరాభవ నామ పరాభవం అంటే సాధారణంగా ఓటమి లేదా అవమానం అని అర్థం వచ్చినప్పటికీ ఆధ్యాత్మికంగా అహంకారాన్ని జయించడం లోపాలను సరిదిద్దుకోవడం మరియు ఆత్మ పరిశీలన ద్వారా ఉన్నత స్థితికి సూచిస్తుందని, మనలోని అహంకారం, స్వార్థం వంటి వాటి వదిలి మంచి మార్గంలో నడవాలని ప్రకృతి ఇచ్చే ఒక అవకాశం అని, సవాళ్లను ఎదుర్కొని లోపాలను గుర్తించి అధిగమించే కాలం అని పేర్కొన్నారు.

## శ్రీరామనవమి ఉత్సవముల ఆహ్వాన పత్రికల ఆహ్వానం..




**పామూరు, మార్చి 18, క్రైం కౌంటర్** పామూరు పట్టణంలోని తూర్పు వీధి నందు వెలసిన శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం నందు శ్రీ సీతారాముల వారి కళ్యాణం ఉత్సవములు నేటి నుండి 26 తేదీ వరకు అంగరంగ వైభవంగా జరుపుబడును. అందులో భాగంగా శ్రీరామనవమి ఉత్సవముల ఆహ్వాన పత్రికలను గ్రామస్తులకు, ఉభయ దాతలకు కోదండ రామస్వామి దేవస్థానం కమిటీ అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ జ్యువెలర్స్ అధినేత గుత్తి వెంకటరాజా, సుత్తినేని రమణయ్య, మాలపాటి వెంకటేశ్వర్లు, తేలపుటి హాజరెత్ తదితరులు ఉభయ దాత ఎస్ వి ఎస్ దంత వైద్యశాల వైద్యులు డాక్టర్ ఫణి కృష్ణకు అందజేశారు.

## అబ్దుల్ అజీజ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే ఇంటూరి



**నెల్లూరు కంచర్ల మల్లికార్జునరావు క్రైం కౌంటర్ ప్రతినిధి,** నెల్లూరు పార్లమెంట్ టీడీపీ మాజీ అధ్యక్షులు, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ తల్లి ఇటీవల మరణించారు. ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు నెల్లూరులోని అబ్దుల్ అజీజ్ ఇంటికి వెళ్లి వారిని బుధవారంపరామర్శించారు. ఆయన వెంటటిడిపి నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, కందుకూరు పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు షేక్ మున్నా, 7వ వార్డు అధ్యక్షుడు షేక్ గౌస్ బాషా తదితరులు ఉన్నారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన.. యరవ రమా శ్రీనివాస్ (కనిగిరి నియోజకవర్గ ఏఎంసీ చైర్మన్)



**పామూరు, మార్చి 18, క్రైం కౌంటర్** కనిగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు కనిగిరి నియోజకవర్గ వ్యవసాయ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పరాభవ నామ పరాభవం అంటే సాధారణంగా ఓటమి లేదా అవమానం అని అర్థం వచ్చినప్పటికీ ఆధ్యాత్మికంగా అహంకారాన్ని జయించడం లోపాలను సరిదిద్దుకోవడం మరియు ఆత్మ పరిశీలన ద్వారా ఉన్నత స్థితికి సూచిస్తుందని, మనలోని అహంకారం, స్వార్థం వంటి వాటి వదిలి మంచి మార్గంలో నడవాలని ప్రకృతి ఇచ్చే ఒక అవకాశం అని, సవాళ్లను ఎదుర్కొని లోపాలను గుర్తించి అధిగమించే కాలం అని అని పేర్కొన్నారు.

# దివ్యాంగుల శక్తి పథకం ప్రారంభం












**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా....మార్కాపురం పట్టణం.**

ఈరోజు రాష్ట్రంలో దివ్యాంగుల శక్తి పథకం ప్రారంభమైంది. ఈ పథకంలో భాగంగా 40% పైన ఉన్న దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. ఈ సందర్భంగా మార్కాపురం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఆర్టీసీ డిఎం ఆధ్వర్యంలో మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు గారు మరియు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి , ఆదేశాల మేరకు మార్కాపురం పట్టణ తెలుగుదేశం నాయకులు ముఖ్య అతిథులుగా విచ్చేసి ఈ పథకాన్ని ప్రారంభించారు.

ఈ పథకంలో భాగంగా 45% పైబడిన దివ్యాంగులకు పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సులలో 100% రాయితీతో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. సూపర్ లగ్జరీ బస్సులలో దివ్యాంగులు 50% రాయితీతో ప్రయాణం చేయవచ్చు. దీనికి సదరం సర్టిఫికెట్ లేక దివ్యాంగుల గుర్తింపు పత్రం తప్పనిసరిగా దివ్యాంగులు తమతో తీసుకువచ్చి బస్సుల్లో ప్రయాణించవచ్చు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో దివ్యాంగులకు టేస్టీ భోజనం ఏర్పాటు చేశారు....

## బి.ఆర్ ఆక్స్ఫర్డ్ పాఠశాలలో వైభవంగా ఉగాది వేడుకలు.



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు** ,పట్టణ పరిధిలోని పామూరు రోడ్డు నందు ఉన్న బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ పాఠశాల లో ముందస్తు ఉగాది వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. బాల, బాలికలు సాంప్రదాయ వస్త్రాలను ధరించి.. భక్తి శ్రద్ధలతో లక్ష్మి పూజ చేసి ప్రసాదాలు,ఉగాది పచ్చడి పంచిపెట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బి.ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ.. ఉగాది తెలుగువారి నూతన సంవత్సరం అని షడ్రుచులు ఉగాది పచ్చడిలాగా మన జీవితం ఉంటుందన్నారు.

జీవిత గమనంలో కష్ట సుఖాలను అనుభవిస్తూ ముందుకు సాగాలని తెలిపారు. విద్యాసంస్థల డైరెక్టర్ జి.బాల భాస్కర రావు మాట్లాడుతూ.. విద్యార్థులందరూ కొత్త సంవత్సరంలో కొత్త లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని వాటిని నెరవేర్చుకోవాలని ఆకాంక్షించారు. అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు డైరెక్టర్ బి. నరేంద్రబాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన.. మెంటా నరసింహారావు (టిడిపి మండల యువత అధ్యక్షుడు)



**పామూరు, మార్చి 18, క్రైం కౌంటర్** తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు పామూరు మండల టిడిపి యూత్ అధ్యక్షుడు వెంటా నరసింహారావు పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పరాభవ నామ పరాభవం అంటే సాధారణంగా ఓటమి లేదా అవమానం అని అర్థం వచ్చినప్పటికీ ఆధ్యాత్మికంగా అహంకారాన్ని జయించడం లోపాలను సరిదిద్దుకోవడం మరియు ఆత్మ పరిశీలన ద్వారా ఉన్నత స్థితికి సూచిస్తుందని, మనలోని అహంకారం, స్వార్థం వంటి వాటి వదిలి మంచి మార్గంలో నడవాలని ప్రకృతి ఇచ్చే ఒక అవకాశం అని, సవాళ్లను ఎదుర్కొని లోపాలను గుర్తించి అధిగమించే కాలం అని అని పేర్కొన్నారు.

# ఉగాది శుభాకాంక్షలు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల ప్రజలకు కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ పరాభవ నామ సంవత్సరం ప్రజలందరూ పాడిపంటలతో, వ్యాపారాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని, ఈ ఉగాది అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు నింపాలని షడ్రుచులైన తీపి చేదు వగరు పులుపు కారం లాంటి రుచులతో జీవితం నిండాలని తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అందరికీ మంచి జరగాలని, ఈ పరాభవ నామ సంవత్సరంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

క్రైం కౌంటర్ క్రిష్ణా




**ఎన్.టీ.అర్. జిల్లా విజయవాడ:::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి:::::** నిరుపేద బ్రాహ్మణ కుటుంబాలకు బాసటగా అంతిమ సహాయ సహకార సంఘం ప్రస్తుతం బ్రాహ్మణులకి జీవన భృతి లేక చాలామంది నిరుపేద బ్రతుకులు వెళబుచ్చుతూ,పోటీ పడలేక నిస్సహాయస్థితిలో వ్యవసాయ పనులకు, కూలి పనులకు వెళ్ళలేక వివిధ దేవాలయాలలోను,ప్రయివేట్ కార్యాలయాలలోనూ చాలిచాలని జీతాలతోనూ ఉమ్మడి కుటుంబాలతోనూ దిన,దినం కుటుంబ పోషణ కరువై నిస్సహాయ స్థితిలో వున్న నిరుపేద బ్రాహ్మణులకు తమవంతుగా అంతిమ దహన సంస్కారం నిర్వహించుటకు గాను 10,000రూపాయలు ఆర్థిక సహాయం మరియు 5000రూపాయలు క్రతువు నిమిత్తముగా అగు ద్రవ్యములను అందిచాలనే ధ్రుడ సంకల్పముతో ఏలేశ్వరపు జగన్మోహన్ రాజు,పులుపుల సుబ్బరాయ శర్మ తమ సంపాదన లో కొంతభాగాన్ని అందిస్తూ,పేద కుటుంబాలకు బాసటగానిలబడి తమవంతుగా నిరుపేద బ్రాహ్మణ సేవ చేస్తూ ముందుకు తీసుకు వెళు తున్నారని,2024 వ సంవత్సరంలో వచ్చిన తుఫాను కారణముగా కుల,మతాలకు అతీతంగా 1000 మందికి పైగా తమ వంతు సహాయం అందించి అందరి మన్ననలను పొందుతూన్నారని,ఇప్పటి వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికి 1800 నిరుపేద బ్రాహ్మణ కుటుంబాలకు అంతిమ సంస్కార సహాయ సంఘం ద్వారా 15,000 రూపాయలు ధన,వస్తు రూపంగా అందిచామని,బెంగుళూరు లో కూడా 2 కుటుంబాల ప్రజలకు సహాయం చేసామని,భవిష్యత్ లో సంస్థని మరింత విస్తరించే విధముగా కార్యాచరణకు విస్తృత చర్యలు చేపడుతున్నామని ప్రధాన కార్యదర్శి పులుపుల సత్య సాయి శర్మ తెలియచేసారు

## ‘జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారుల పనితీరు ప్రశంసనీయం ”అన్న ఏ.పీ.ఎం.పీ.ఏ. రాష్ట్ర అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ యాదవ్

**ఎన్.టీ.అర్.జిల్లా విజయవాడ: ::::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి:::** విజయవాడ, ఎన్టీఆర్ జిల్లాలో జర్నలిస్టులందరికీ మీడియా అక్రిడిటేషన్స్ అందించడంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారుల పనితీరు ప్రశంసనీయమని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ (ఏ.పీ.ఎం.పీ.ఏ.) రాష్ట్ర అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం విజయవాడలోని గవర్నర్‌పేట ప్రాంతంలో ఉన్న జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో సీనియర్ జర్నలిస్ట్, ఎన్టీఆర్ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు యేమినేని వెంకటరమణ ఆధ్వర్యంలో విజయవాడ నగర అధ్యక్షుడు తాళ్లూరు అనిల్ కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. అనంతరం ఈ సందర్భంగా ఏ.పీ.ఎం.పీ.ఏ. రాష్ట్ర కార్యదర్శి పసుపులేటి చైతన్య, విజయవాడ నగర ఉపాధ్యక్షుడు వేల్పుల ప్రశాంత్, కోట రాజా తదితరులు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారులను కలిసి దుశాలువాతో సన్మానించారు. జర్నలిస్టుల పట్ల అధికారులు చూపిన సానుకూల దృక్పథం, పారదర్శక విధానాన్ని ప్రశంసిస్తూ సంఘం నాయకులు తమ కృతజ్ఞతలు తెలిపారు. వీర్ల శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ, జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు అందజేయడం అనేది కేవలం పరిపాలనా ప్రక్రియ మాత్రమే కాకుండా, మీడియా రంగానికి ప్రభుత్వ గుర్తింపు, ప్రోత్సాహం అన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో ఈ ప్రక్రియను వేగవంతంగా, నిష్పక్షపాతంగా అమలు చేయడంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీషా పర్యవేక్షణలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారులు కీలక పాత్ర పోషించారని ఆయన ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా డిపిఆర్ఓ రమణ, డివిజనల్ పి.ఆర్.ఓ.రవి,మరియు ప్రసాద్ తదితర అధికారులు జర్నలిస్టులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, ప్రతి అంశాన్ని సమగ్రంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరి వర్కింగ్ జర్నలిస్ట్ కు అక్రిడిటేషన్ అందేలా చర్యలు తీసుకోవడం అభినందనీయం కమిటీ సభ్య యేమినేని వెంకట రమణ పేర్కొన్నారు. అలాగే జర్నలిస్టులు సమాజానికి అద్దం పట్టే వర్గమని, వారి పనితీరుకు సరైన గుర్తింపు లభించడం అవసరమని ఆయన అన్నారు. అక్రిడిటేషన్ కార్డుల ద్వారా జర్నలిస్టులకు అధికారిక గుర్తింపు లభించడంతో పాటు వివిధ ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం కలుగుతుందని, సమాచార సేకరణలో సౌలభ్యం పెరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారులు మాట్లాడుతూ, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా మార్గదర్శకత్వంలో ఈ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించామని తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు జర్నలిస్టు సంఘాల సభ్యులతో పలుమార్లు చర్చలు జరిపి, అర్హత ప్రమాణాలను స్పష్టంగా నిర్ధారించి, ప్రతి అర్హుడైన జర్నలిస్టుకి అక్రిడిటేషన్ అందేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో పారదర్శకతను పాటించడం, ఎటువంటి వివక్ష లేకుండా వ్యవహరించడం తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో, వారి వృత్తి అభివృద్ధికి సహకరించడంలో జిల్లా పౌర సంబంధాల శాఖ ఎల్లప్పుడూ ముందుండుతుందని అధికారులు హామీ ఇచ్చారు.










జర్నలిస్టులు మరియు ప్రభుత్వ యంత్రాంగం మధ్య పరస్పర అవగాహన, సహకారం పెరిగితే సమాజానికి మరింత నాణ్యమైన సమాచారాన్ని అందించగలమని వారు అభిప్రాయపడ్డారు. మొత్తంగా, ఎన్టీఆర్ జిల్లాలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా ప్రభుత్వం, అధికారులు మరియు మీడియా వర్గాల మధ్య మంచి అనుబంధం నెలకొన్నదని ఈ కార్యక్రమం స్పష్టం చేసింది. ఇది భవిష్యత్తులో కూడా మీడియా–ప్రభుత్వ సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా కీలక అడుగుగా భావించవచ్చన్నారు.

## మరో 15 రోజులకు అవసరమైన గ్యాస్ నిల్వలు సిద్ధం: సీఎం చంద్రబాబు




అమరావతి, మార్చి 18: రాష్ట్రంలో గ్యాస్ సరఫరా విషయంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్టీజీఎస్ నుంచి కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో 14 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ గ్యాస్ నిల్వలు ఉన్నాయని తెలిపారు. మరికొన్ని మెట్రిక్ టన్నులు త్వరలో అందుబాటులోకి రానున్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎల్పీజీ సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవని స్పష్టం చేశారు. మరో 15 రోజులకు అవసరమైన గ్యాస్ నిల్వలు సిద్ధంగా ఉన్నాయని ముఖ్యమంత్రి వివరించారు.

ఆసుపత్రులు, హాస్టళ్లు, దేవాలయాలకు గ్యాస్ సరఫరాలో ఎలాంటి కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. ప్రజలు ప్యానిక్ అవకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈకేవైసీ, ఓటీపీల ద్వారా గ్యాస్ సిలిండర్ల డైవర్షన్ లేకుండా పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలకు తక్షణం అందుబాటులోకి వచ్చే ప్రత్యామ్నాయాలపై అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్రంలో ఇండక్షన్ స్టవ్స్ స్టాక్‌లను పెంచేలా చూడాలని ఆదేశించారు. గ్యాస్ కంపెనీలు స్వల్పకాలికంగా ఉత్పత్తి పెంచి, మెరుగైన పంపిణీ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

రాష్ట్రంలో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్‌ను మరింత విస్తరించే అంశంపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఏపీలోని కేజీ(కృష్ణా గోదావరి) బేసిన్‌లో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును పైప్డ్ నెట్వర్క్ ద్వారా ప్రజలకు సరఫరా చేసేలా చూడాలని పేర్కొన్నారు. సీఎన్జీ, పీఎన్జీల వినియోగాన్ని గరిష్ఠంగా పెంచే అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. ఈ సమావేశానికి సీఎస్ సాయి ప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు, పెట్రోలియం కంపెనీల ప్రతినిధులు, గెయిల్, ఓఎన్జీసీ అధికారులు హాజరయ్యారు.

వంద శాతం గ్యాస్ అందిస్తున్నాం: మంత్రి నాదెండ్ల

ఏపీలో ఎక్కడా గ్యాస్ కొరత లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. 100 శాతం ప్రజలకు గ్యాస్ అందిస్తున్నామన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. గతంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఉండేవారని.. ఇప్పుడు వారు ఆరోగ్యశాఖ కిందకు మారినట్లు చెప్పారు. ఫుడ్ సేఫ్టీ అధికారుల కొరత ఉందని... వాటిని త్వరలో భర్తీ చేస్తామని ప్రకటించారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై నిఘా పెట్టామన్నారు. ఎక్కడ అక్రమ రవాణా జరుగుతున్నా ఉక్కుపాదం మోపుతున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

## మార్పు మొదలైంది..!

**దశాబ్దా కాలంగా బూడిద సమస్య..**
**ఇసుక,కంకర,బూడిద, ఓవర్ లోడింగ్ వేస్తే కఠిన చర్యలే..**
**శాంతి భద్రతలను కాపాడే లక్ష్యంగా సీఐ సుబ్రహ్మణ్యం అడుగులు**




**ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం,మార్చ్ 18(క్రైంకౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** దశాబ్ద కాలంగా ఉన్న సమస్యలపై మార్పులు మొదలయ్యాయి బుధవారంనాడు వి టీ పి ఎస్ యాష్ పాండ్ నందు గల టిప్పర్ లారీ ఓనర్స్ సొసైటీ ఆఫీస్ నందు వెస్ట్ జోన్ ఎసిపి దుర్గారావు సమక్షంలో ట్రాఫిక్ నియమాలు, అధిక లోడు మరియు మద్యం సేవించి వాహనం నడపడం గురించి లారీ ఓనర్స్ కు మరియు డ్రైవర్లకు అవగాహన కల్పించరు ఇబ్రహీంపట్నం సీఐ సుబ్రహ్మణ్యం. శాంతి భద్రతలను కాపాడే దిశగా అడుగులు వేస్తూ సమస్య ఉన్నచోట పరిష్కారాన్ని వెతుకుతూ ప్రజలకు చేరువయ్యే విధంగా సీఐ సుబ్రహ్మణ్యం పనిచేస్తున్నరని స్పష్టంగా కనిపిస్తుంది.మున్ముందు ఏవిధంగా మార్పు తెస్తారో వేచిచుడాలి.

## ఖమేనీ మాస్కోలో ఉన్నారన్న వార్తలు ఫేక్.. ఇరాన్ సంచలన ప్రకటన!



ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా జరిపిన దాడుల్లో కొత్త సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ తీవ్రంగా గాయపడినట్లు ఇటీవల వార్తలు వెలువడ్డాయి. దీంతో ఆయన చికిత్స కోసం రష్యా రాజధాని మాస్కోకు తరలించబడ్డారని పలు అంతర్జాతీయ మీడియా సంస్థలు కథనాలు ప్రచురించాయి.అదే సమయంలో, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్వయంగా ఖమేనీని ఆహ్వానించినట్లు కూడా ప్రచారం జరిగింది. ఈ వార్తల నేపథ్యంలో ఇరాన్ అధికారికంగా స్పందించింది.రష్యాలోని ఇరాన్ రాయబారి కాజెమ్ జలాలీ మాట్లాడుతూ, ఖమేనీ రష్యాలో ఉన్నారన్న వార్తలు పూర్తిగా అసత్యమని స్పష్టం చేశారు. ఈ ప్రచారం అంతా మానసిక యుద్ధానికి భాగమని ఆయన పేర్కొన్నారు.అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు ముందు కూడా సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ రష్యా, వెనెజువెలాలకు వెళ్లేందుకు ప్రయత్నించారన్న తప్పుడు వార్తలు వచ్చాయని ఆయన గుర్తుచేశారు. ఇప్పుడు మొజ్తబా ఖమేనీపై కూడా అదే తరహా ప్రచారం జరుగుతోందని విమర్శించారు.“మా దేశ నాయకులు ఎక్కడికో పారిపోయి దాక్కోవాల్సిన అవసరం లేదు. వారు ప్రజల మధ్యే ఉంటారు,” అని కాజెమ్ జలాలీ ఎక్స్‌లో పేర్కొన్నారు. ఈ విషయంపై రష్యా అధికార ప్రతినిధి మాత్రం స్పందించడానికి నిరాకరించారు.ఇదిలా ఉండగా, అయతుల్లా అలీ ఖమేనీ మరణానంతరం మొజ్తబా ఖమేనీ సుప్రీం లీడర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అయితే యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఆయన బహిరంగంగా కనిపించలేదు. మరోవైపు, ఈ దాడుల్లో ఆయనకు గాయాలయ్యాయని అమెరికా వర్గాలు పేర్కొన్నాయి. దీంతో ఆయన చికిత్స కోసం రష్యాకు వెళ్లారన్న వార్తలు వైరల్ అయ్యాయి.ఈ నేపథ్యంలో ఇరాన్ రాయబారి స్పందిస్తూ, ఈ కథనాలన్నీ నిరాధారమని మరోసారి స్పష్టం చేశారు.

## రైతుల ఇళ్లకు వెళ్లి సంక్షేమ పథకాలపై అవగాహన

కౌతాళం పట్టణంలో బుధవారం ‘రైతన్న మీకోసం వారోత్సవాలు’ మూడో రోజు కార్యక్రమం జరిగింది. టీడీపీ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి, యువ నాయకుడు ఎన్. రాకేష్ రైతుల ఇళ్లకు వెళ్లి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. రైతుల సమస్యలను తెలుసుకుని, ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.





# ఆ సినిమా సక్సెస్ తర్వాత 25 చిత్రాలకు నో చెప్పాను..

తెలుగు సినీ పరిశ్రమలో తనదైన ముద్ర వేశారు సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్. ఎన్నో సూపర్ హిట్ చిత్రాలకు మంచి మ్యూజిక్ అందించారు. కానీ ఇప్పుడు సినిమాలకు దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలో ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన తన కెరీర్, ముఖ్యంగా చిత్రం సినిమా నేపథ్యం గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఆయన గాత్రం గురించి మాట్లాడుతూ, అది సహజసిద్ధంగా వచ్చిన అదృష్టమని, తన తల్లిదండ్రుల జీన్స్ వల్లే తనకు ఈ గొంతు లభించిందని తెలిపారు. ప్రాక్టీస్ చేయనని, పాటలు కంపోజ్ చేసిన తర్వాత వాటిని మళ్లీ విననని, కేవలం షోలు ఉన్నప్పుడు మాత్రమే వాటిని పాడుతానని ఆయన వెల్లడించారు. తాను సింగర్స్‌కు ఒక రాంగ్ ఎగ్జాంపుల్ అవుతానని, అందుకే తన విధానాలను ఎవరికీ చెప్పనని సరదాగా అన్నారు.దర్శకుడు తేజతో తన అనుబంధం చిత్రం సినిమా కంటే ముందే మొదలైందని ఆర్పీ పట్నాయక్ వివరించారు. తేజ ఒక సినిమాకు కెమెరామెన్‌గా పనిచేస్తున్నప్పుడు, ఒక పర్టిక్యులర్ సిచువేషన్ కోసం థీమ్ కంపోజ్ చేసే అవకాశం తనకు వచ్చిందని తెలిపారు. ఆ థీమ్ సినిమాలో ఉపయోగించబడకపోయినా, తేజ తన పనితీరును అప్పుడే గుర్తించారని చెప్పారు. తేజ తక్కువ రెమ్యూనరేషన్ వస్తుండడంతో దర్శకుడిగా మారాలని నిర్ణయించుకున్నారని, చిత్రం సినిమాను పరిమిత బడ్జెట్‌లో తీయాలని సంకల్పించారని ఆర్పీ పట్నాయక్ పేర్కొన్నారు. రామోజీరావుతో మాట్లాడి, తక్కువ బడ్జెట్‌లో సినిమా చేసేందుకు ఒప్పించారని తెలిపారు.చిత్రం సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్‌గా ఆర్పీ పట్నాయక్‌ను తేజ స్వయంగా ఎంపిక చేసుకున్నారు. లోకల్‌గా ఉండి, తక్కువ ఖర్చుతో, కొత్త దర్శకుడి మాట వినే మ్యూజిక్ డైరెక్టర్ కావాలనే ఉద్దేశంతో తనను ఎంచుకున్నారని ఆర్పీ పట్నాయక్ చెప్పారు. చిత్రం సినిమాలోని పాటలన్నింటికీ కలిపి కేవలం రెండున్నర లక్షల రూపాయలు మాత్రమే ఖర్చయ్యాయని ఆయన ఆశ్చర్యకరమైన విషయాన్ని వెల్లడించారు. రామోజీరావు నుండి తాను అందుకున్న మొదటి చెక్ రూ. 75,000 అని, అది తనకు ఎంతో సెంటిమెంటల్ అని, ఈ రోజు వరకు తన అకౌంట్‌లో ఎప్పుడూ కొంత మొత్తం ఉండేలా చూసుకునేలా ఆ చెక్ తనకు స్ఫూర్తినిచ్చిందని తెలిపారు.చిత్రం విజయం తర్వాత తన కెరీర్‌లో పెద్ద మార్పు వచ్చిందని, అది "నో" చెప్పడం నేర్చుకోవడమని ఆర్పీ పట్నాయక్ అన్నారు. చిత్రం తర్వాత వచ్చిన దాదాపు 22 సినిమాలకు తాను నో చెప్పానని, అన్నీ చిన్న బడ్జెట్ చిత్రాలేనని చెప్పారు. చిత్రం విజయం బడ్జెట్ వల్ల కాదని, అద్భుతమైన కాన్సెప్ట్, ఎంతో అనుభవం ఉన్న టెక్నీషియన్ (తేజ) వల్లే సాధ్యమైందని ఆయన చెప్పారు. సక్సెస్ తర్వాత సెలక్షన్ ముఖ్యమని, వచ్చే ఆఫర్లన్నీ ఒప్పుకుని ఉంటే తన ఫెయిల్యూర్ రేటే ఎక్కువగా ఉండేదని, అప్పుడు "టైమ్‌లెస్ మ్యూజిక్" అనే మాట వచ్చేది కాదని అభిప్రాయపడ్డారు. నో చెప్పడం వల్ల కొందరు తనను అహంకారిగా భావించినా, అది తన కెరీర్ కోసమే తీసుకున్న నిర్ణయమని, తనతో ప్రయాణించిన వారికి తన వ్యక్తిత్వం తెలుసని ఆర్పీ పట్నాయక్ స్పష్టం చేశారు.





# ఇవి సాధారణ టమాటోలు కావు..

సాధారణంగా టమాటోలు అంటే ఎరుపు రంగులో ఉంటాయని మనందరికీ తెలుసు. కానీ, ఇటీవల మార్కెట్‌లో నలుపు, ముదురు ఊదా రంగులో మెరిసిపోయే 'బ్లాక్ చెర్రీ టమాటోలు' అందరినీ ఆకర్షిస్తున్నాయి. ఇవి కేవలం చూడటానికి ప్రత్యేకంగా ఉండటమే కాదు, వీటి రుచి మరియు ఆరోగ్య ప్రయోజనాలు కూడా అద్భుతం. సాధారణ టమాటోల కంటే తీయ్యగా, జ్యూసీగా ఉండే ఈ బుజ్జి టమాటోలు ఇప్పుడు హెల్త్ కాన్షియస్ ఉన్నవారి డైట్‌లో ముఖ్య భాగమయ్యాయి. అసలు ఈ నల్లటి టమాటోల వెనుక ఉన్న ఆ 'సూపర్ పవర్స్' ఏంటో వివరంగా తెలుసుకుందాం.బ్లాక్ చెర్రీ టమాటోలలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలోని సోడియం స్థాయిలను సమతుల్యం చేసి, రక్తపోటును నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. తద్వారా గుండె సంబంధిత వ్యాధుల ముప్పు తగ్గుతుంది. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తప్రసరణ మెరుగుపడి, శరీరంలోని అన్ని అవయవాలకు ఆక్సిజన్ సరైన రీతిలో అందుతుంది.

ఈ టమాటోల్లో ఉండే విటమిన్ జ మరియు యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించి, వృద్ధాప్య ఛాయలు రాకుండా చేస్తాయి. చర్మం సహజంగా మెరిసిపోవడానికి ఇది ఎంతో దోహదపడుతుంది. అలాగే ఇందులోని విటమిన్ ూ రేచీకటి వంటి సమస్యలను నివారించి, కంటి చూపును మెరుగుపరుస్తుంది. డిజిటల్ స్క్రీన్ల ముందు ఎక్కువ సమయం గడిపే నేటి తరానికి ఇది ఒక అద్భుతమైన ఆహారం. బరువు తగ్గాలని ప్రయత్నించే వారికి బ్లాక్ చెర్రీ టమాటోలు ఒక వరం అని చెప్పవచ్చు. వీటిలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి మరియు ఫైబర్ (పీచు పదార్థం) ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల జీర్ణక్రియ సాఫీగా సాగుతుంది, మలబద్ధకం వంటి సమస్యలు దూరమవుతాయి. తక్కువ ఆహారం తీసుకున్నా కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తాయి.

వీటిని కేవలం పచ్చిగా తినడమే కాకుండా సలాడ్లు, పాస్తా, సూప్‌లలో ఉపయోగిస్తే వంటకాలకు ఒక ప్రత్యేకమైన ఫ్లేవర్ వస్తుంది. వీటిలోని తీపి మరియు పులుపు మేళవింపు భోజనానికి కొత్త రుచిని జోడిస్తుంది.

బ్లాక్ చెర్రీ టమాటోలను మీ రోజువారీ ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల చిన్న చిన్న ఇన్ఫెక్షన్ల నుండి దీర్ఘకాలిక వ్యాధుల వరకు అన్నిటికీ చెక్ పెట్టవచ్చు. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం ఈ 'నల్లటి మణిపూసలను' మీ డైట్‌లో చేర్చుకోండి.



# టిఫిన్ తినాల్సిన పనే లేదు..

జొన్న జావపోషకాల గని.. ఇది శరీరానికి శక్తిని, ఆరోగ్యాన్ని అందిస్తుంది. అందుకే.. జొన్న జావ ప్రతిరోజూ తాగాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు.. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాలు పొందవచ్చని పేర్కొంటున్నారు. వాస్తవానికి జొన్నల్లో ఇందులో ఫైబర్, ప్రోటీన్, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, విటమిన్ (నియాసిన్) వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అందుకే.. ఈ సంప్రదాయ పానీయం.. జొన్న జావ ను శతాబ్దాలుగా వినియోగిస్తున్నారు. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఈ జావను తీసుకోవడం వల్ల ఎన్నో సమస్యలు దూరమవుతాయని పేర్కొంటున్నారు. జొన్న జావ.. బరువు తగ్గడానికి, డయాబెటిస్ నియంత్రణకు, ఎముకల బలానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడే ఒక సూపర్ ఫుడ్.. అని ప్రతిరోజూ తప్పనిసరిగా తీసుకోవాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు.. జొన్నపిండి, నీరు -- మజ్జిగతో సులభంగా 5 నిమిషాల్లో తయారుచేసుకునే ఈ జావ, వేసవిలో ఒంటికి చలవ చేసి శక్తినిస్తుంది. వాస్తవానికి జొన్న జావ లేదా జొన్న అంబలి అనేది జొన్న పిండితో తయారుచేసే ఒక పాతకాలపు, ఆరోగ్యకరమైన వంటకం. ఇది శరీరానికి అవసరమైన మంచి బ్యాక్టీరియాను పుష్కలంగా అందిస్తుంది. అల్పాహారంగా లేదా రాత్రి భోజనంగా ఏ వయసు వారైనా దీనిని తీసుకోవచ్చు. క్రమం తప్పకుండా జొన్న అంబలిని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి, ముఖ్యంగా బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఎంతో ఉపయోగపడుతుంది.

జొన్న జావ తయారీ విధానం: ముందుగా, స్టవ్ మీద ఒక గిన్నె పెట్టి ఐదు కప్పుల నీటిని పోసి మరిగించాలి. ఈలోపు, మరొక గిన్నెలో ఒక కప్పు జొన్న పిండిని తీసుకుని, ఒక కప్పు నీటిని కలిపి ఉండలు లేకుండా బాగా కలుపాలి. తర్వాత ఇంకొక కప్పు నీటిని కలిపి పిండిని కొద్దిగా పల్చగా చేయాలి. పిండి ఉండ కట్టకుండా ఉండటానికి ఈ విధంగా నీటితో కలపడం ముఖ్యం.

నీళ్లు బాగా మరిగిన తర్వాత, ఫ్లేమ్‌ను తగ్గించి, కలిపి పెట్టుకున్న జొన్న పిండి మిశ్రమాన్ని నెమ్మదిగా పోస్తూ గరిటెతో నిరంతరం కలుపుతూ ఉండాలి. అడుగున అంటుకోకుండా ఉండటానికి మధ్యమధ్యలో కలుపుతూ, ఐదు నిమిషాల పాటు చిక్కబడే వరకు ఉడికించాలి. రవ్వతో అంబలి చేసేటట్లయితే, ఒక గ్లాసు రవ్వకు ఆరు గ్లాసుల నీళ్లు పోసి, రవ్వ మెత్తగా ఉడికే వరకు సమయం ఎక్కువ తీసుకోవాల్సి ఉంటుంది.

# ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ రిలీజ్.. కోహ్లీ, రోహిత్ స్థానాలు ఇవే

స్పోర్ట్స్ డెస్క్: అత్యుత్తమ ఆటగాళ్ల ర్యాంకులను తాజాగా ఐసీసీ ప్రకటించింది. వన్డే ర్యాంకుల్లో భారత ఆటగాళ్లు సత్తా చాటారు. ఇటీవల వన్డేలు ఆడకపోయినా.. బ్యాటర్ల విభాగంలో విరాట్ కోహ్లీ (2), రోహిత్ శర్మ (4), శుభ్‌మన్ గిల్ (5) టాప్-5లో కొనసాగుతున్నారు. న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. పాకిస్థాన్‌పై వన్డే సిరీస్‌ను గెలిపించిన బంగ్లా సారథి మెహెదీ హాసన్ మిరాజ్ బౌలర్ల లిస్ట్‌లో తొమ్మిది స్థానాలను ఎగబాకి ఏడో ర్యాంకుకు చేరాడు.బౌలర్ల జాబితాలో భారత్ నుంచి కుల్‌దీప్ యాదవ్ ఒక్కడే 8వ స్థానంతో టాప్-10లో ఉన్నాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో మిరాజ్ రెండు స్థానాలు పైకొచ్చి రెండో ర్యాంకులో నిలిచాడు. ఇక్కడ టాప్-10లో టీమిండియా నుంచి అక్షర్ పటేల్ పదో ర్యాంకుతో కొనసాగుతున్నాడు. జట్ల పరంగా టెస్టు ర్యాంకింగ్స్‌లో నాలుగో స్థానంలో ఉన్న భారత్.. వన్డే, టీ20 ఫార్మాట్లలో నంబర్ వన్ స్థానంలో కొనసాగుతోంది. ఇక.. టీ20 బౌలింగ్ విభాగంలో స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఒక ర్యాంకును మెరుగుపర్చుకుని టాప్-5లోకి దూసుకొచ్చాడు. అఫ్గాన్ స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్(753), వరుణ్ చక్రవర్తి(740) తొలి రెండు స్థానాల్లో నిలిచారు. బ్యాటింగ్ జాబితాలో ఎలాంటి మార్పులూ లేవు. భారత యువ హిట్టర్లు అభిషేక్ శర్మ(875), ఇషాన్ కిషన్ (871) తొలి రెండు స్థానాలను పదిలం చేసుకున్నారు. ఆల్‌రౌండర్ల జాబితాలో జింబాబ్వే ఆటగాడు సికందర్ రజా, భారత స్టార్ ప్లేయర్ హార్దిక్ పాండ్యవే తొలి రెండు స్థానాలు.




# బుమ్రా కాంట్రాక్ట్‌పై బీసీసీఐ పునరాలోచన!

ఇంటర్నెట్ డెస్క్: బీసీసీఐ ఇటీవలే టీమిండియా ప్లేయర్ల కాంట్రాక్ట్ జాబితాను ప్రకటించిన విషయం తెలిసిందే. ఇంతకుముందు ఉన్న ఏ ప్లస్ కేటగిరినీ బీసీసీఐ పూర్తిగా తొలగించింది. స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా ఈ కేటగిరీలోనే ఉండేవారు. వారికి ఏడాదికి రూ.7 కోట్లను బోర్డు పారితోషికంగా చెల్లించేది. అయితే ఏ ప్లస్ కేటగిరీని తొలగించడంతో బుమ్రా ఏ కేటగిరీకి వచ్చాడు. దీనికి రూ.5 కోట్లు మాత్రమే బోర్డు చెల్లించనుంది. దీంతో అన్ని ఫార్మాట్లలో ఆడుతున్న బుమ్రా దాదాపు రూ.2 కోట్లను కోల్పోతున్నాడు.బుమ్రా కాంట్రాక్ట్‌పై బీసీసీఐ పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. అతడు నష్టపోతున్న రూ.2కోట్లను పరిహారంగా కింద బీసీసీఐ ఇవ్వనున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో పాటు మరికొందరు ఆటగాళ్ల ప్రదర్శనను కూడా దృష్టిలో పెట్టుకుని వారి కాంట్రాక్టు మొత్తాలను కూడా బీసీసీఐ పెంచే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై బీసీసీఐ నుంచి ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. టీమిండియా టీ20 ఫార్మాట్ వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని కూడా బీసీసీఐ పెంచే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అక్షర్ ప్రస్తుతం గ్రేడ్ సిలో ఉన్నాడు. అతడు కేవలం రూ.కోటి మాత్రం అందుకుంటున్నాడు.అయితే గతంలో ఏ ప్లస్ కేటగిరీ దక్కించుకోవాలంటే క్రికెటర్లు మూడు ఫార్మాట్లలో ఆడుతూ, కనీసం ఒక్క ఫార్మాట్లో అయినా టాప్ 10 ర్యాంకింగ్‌లో ఉండాలనే నిబంధన ఉండేది. విరాట్, రోహిత్ శర్మ టెస్టు, టీ20లకు వీడ్కోలు పలికి కేవలం వన్డేల్లోనే కొనసాగుతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం వారు బీ కేటగిరీలో ఉన్నారు. కాగా ఏ కేటగిరీలో శుభ్‌మన్ గిల్, జడేజా, బుమ్రా కొనసాగుతున్నారు.




Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No's: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In